

తెప్పపై కామాక్షమ్మ వైభవం

తిరుపతిలోని కపిలతీర్థం పుష్కరిణిలో కామాక్షమ్మ తెప్పలపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. - 8లో



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. - 8లో



హంద్రీ నీవాలో జలహారతి

హంద్రీనీవా కాలువ ద్వారా వచ్చిన కృష్ణా జలాలకు బైరెడ్డిపల్లి మండలంలో రైతులు జలహారతి సమర్పించారు. - 8లో

రైతుబాగుంటే రాజ్యం బాగుంటుందనే మాటను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిజం చేసింది. ఉన్న గ్రామంలోనే ఆర్బీకేల ద్వారా రైతులకు సకల సేవలు అందిస్తోంది. ఇబ్బందులేకుండా సేద్యం సజావుగా సాగేందుకు తోడ్పాటునిస్తోంది. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు ఎమ్మార్పీకే అందజేస్తోంది. దీనికి తోడు ఏ పంటకు ఏ తెగులు సోకిందో అక్కడి సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన సూచనలు, సలహాలు రైతులకు ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

భరోసాతో సాగు!



ముడియూరు రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

రైతు భరోసా కేంద్రాలతో ఇంటి ముంగిటే సేవలు

- పండుగలా మారిన వ్యవసాయం
- రైతుకు వెన్నుదన్నుగా రాష్ట్ర ప్రభుత్వం
- ఎమ్మార్పీకే ఎరువులు, పురుగు మందులు
- భూసార పరీక్షల ఆధారంగా పంటల సాగు
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

సాక్షి, తిరుపతి డెస్క్: ముడియూరు తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో ఉంది. ఒకప్పుడు ఈ ప్రాంత రైతులు విత్తనాలు, పురుగుల మందుల కోసం తమిళనాడుకు వెళ్లేవారు. అధిక ధరకు విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసుకోవాలి. వాటిని తరలించడానికి అద్దె వాహనాలకు అధిక ధర చెల్లించాలి. ఇంత శ్రమ, డబ్బు ఖర్చు చేసినా కొన్నిసార్లు నకిలీ విత్తనాల వల్ల పంట సరిగా వచ్చేది కాదు. రైతుల కష్టాలను గుర్తించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయాల పరిధిలో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో శనివారం 'సాక్షి' బృందం ముడియూరు రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించింది. అక్కడ అందుతున్న సేవలను గుర్తించి రైతుల మనోగతాన్ని తెలుసుకుంది. ఆర్బీకేలు తమ కష్టాన్ని తీర్చే రథసారథిగా నిలుస్తున్నాయని అన్నదాతలు సంతోషం వ్యక్తం చేయడం కనిపించింది. ఇంకా వారు ఏమన్నారంటే..

ఆర్బీకేల్లో సేవలు

- నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు
- డిజిటల్ ఆధారితసేవల ద్వారా ఈ మల్టీ ఫంక్షనల్ కియోస్కులు
- సబ్సిడీపై వేరుశనగ, పచ్చిరొట్ట విత్తనాలు
- సీఎం యాప్ ద్వారా పంటలకు గిట్టుబాటు ధర
- భూసార పరీక్షలు
- వైఎస్సార్‌యంత్ర సేవ ద్వారా అందుబాటులో వ్యవసాయ పరికరాలు
- సున్నావడ్డీతో బ్యాంకు రుణాలు
- పొలంబడి ద్వారా రైతుల పొలాల్లోనే శిక్షణా కార్యక్రమాలు

తిరుపతి, చిత్తూరు జిల్లాల సమాచారం

	తిరుపతి జిల్లా	చిత్తూరు జిల్లా
మొత్తం ఆర్బీకేలు :	445	502
ఇప్పటివరకు రైతులకు అందించిన సేవలు :	4 లక్షలు	3.28 లక్షలు

ముడిమూరు రైతు భరోసా కేంద్రం పరిధిలో

గ్రామాలు	11	రైతులు	800
సాగుభూమి 2,452 ఎకరాలు			
మామిడి	250	ఉద్దులు	50
చెరుకు	196	సంపంగి	70
వేరుశనగ	336	పూల సాగు	28
వరి	146	కూరగాయలు	40
సజ్జ	163	మిరప	10
ప్రొద్దుతిరుగుడు	60		



ఉచిత పంటల బీమా

గాలీవాన, మండుటెండలొచ్చినప్పుడు మా పంటలు చేతికొచ్చేవి కావు. అలాంటి సమయంలో తీవ్రంగా నష్టపోయేవాళ్లం. అప్పులపాలై కుటుంబాలు వీధిన పడేవి. కొన్ని సార్లు ఆత్మహత్య చేసుకోవాలనిపించేది. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రంలో పనిచేసే వ్యవసాయ సహాయకులు మా పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్నారు. తద్వారా ఉచిత పంటల బీమా పథకం వర్తిస్తుంది. కష్టకాలంలో పంట నష్టపోయినప్పుడు మేము పెట్టిన పెట్టుబడి బీమా రూపంలో ప్రభుత్వమే చెల్లిస్తోంది.

– ఎ.పరంధామరెడ్డి, మామిడి రైతు, పులింగుంట గ్రామం, ముడియూరు

పంటకు మద్దతు ధర

రైతు భరోసా కేంద్రాల ద్వారా మేము పండించే పంటను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. గతంలో పంట చేతికందే సమయంలో దళారులు సిండికేట్‌గా ఏర్పడి ధర తగ్గించే వాళ్లు. ధర వచ్చేంత వరకు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి వీల్లేకుండా ఉండడంతో వారి చెప్పిన ధరకే కళ్లాల్లోనే అమ్మేసే వాళ్లం. ఇప్పుడు పరిస్థితి మారింది. నాలుగేళ్లుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి స్థానికంగా ఉన్న ఆర్బీకేల ద్వారా పంటను కొనుగోలు చేస్తోంది. ఆ తర్వాత వెంటనే చెల్లింపులు చేస్తున్నారు. దీంతో దళారీ వ్యవస్థకు చెక్‌పడింది.

– కె.గోపి, వేరుశనగ రైతు, తులసిక్రిష్ణాపురం, ముడియూరు





నకిలీ సమస్య తప్పింది

రైతు భరోసా కేంద్రం ఏర్పాటైన తరువాత నకిలీ విత్తనాల సమస్య తప్పింది. గతంలో విత్తనాలు కొనాలంటే పట్టణాలకో, తమిళనాడులోని ఊత్తుకోట, తిరువళ్లూరు, తిరుత్తణి ప్రాంతాలకో వెళ్లాల్సి వచ్చేది. అక్కడ ఎమ్మార్పీ కన్నా ఎక్కువ డబ్బు పెట్టి కొనాల్సి వచ్చేది. రవాణా ఖర్చులు భారీగా ఉండేవి. కొన్ని సార్లు నకిలీ విత్తనాల వల్ల పంట సరిగా వచ్చేది కాదు. దీనివల్ల నష్టాలే మిగిలేవి. రైతు భరోసా కేంద్రాలు ఏర్పడ్డ తరువాత నాణ్యమైన విత్తనాలు ఇక్కడే దొరుకుతున్నాయి. వేరుశనగ, పచ్చిరొట్ట వంటి సబ్సిడీ విత్తనాలూ అందిస్తున్నారు. మూడేళ్లుగా నకిలీ విత్తనాల సమస్య లేదు.

– బి.గజేంద్రరెడ్డి, వరి రైతు, పులింగుంట గ్రామం, ముడియూరు

సలహాలు, సూచనలు అందిస్తున్నారు

వాతావరణ మార్పులకనుగుణంగా రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులు మాకు సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఏ పంటకు ఏ సమయంలో ఎలాంటి ఎరువులు వేయాలన్న విషయాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. దీంతోపాటు పురుగుల నివారణకు ఎలాంటి మందులు వాడాలి.. వాటిని ఎంత మోతాదులో..వేయాలి అనే కీలయమైన అంశాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి రైతులకు సలహాలిస్తున్నారు. కొందరికి శిక్షణ కూడా ఇస్తున్నారు. గతంలో ఇలాంటి అవకాశం ఉండేది కాదు.

–ఎస్.దీనదయాళ్, మిర్చి రైతు, పాత తులసి క్రిష్ణాపురం, ముడియూరు





బాడుగకు వ్యవసాయ పనిముట్లు

ఆర్బీకేల్లో వ్యవసాయ పనిముట్లు బాడుగకు అందిస్తున్నారు. గతంలో సబ్సిడీ విత్తనాలు మాత్రమే అదీ మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లో ఇచ్చేవాళ్లు. అప్పుడు వాటి కోసం క్యూలో రోజుల తరబడి వేచి ఉండేవాళ్లం. వ్యవసాయ పనిముట్లు ప్రయివేటు దుకాణాల్లో తెచ్చుకోవాల్సి వచ్చేది. ఆర్బీకేలు ఏర్పడ్డ తరువాత ఆ సమస్య తీరింది. రవాణా ఖర్చు.. సమయం కూడా ఆదా అవుతోంది.

– చెంగల్రాయరెడ్డి, వేరుశనగ రైతు, పులింగుంట గ్రామం, ముడియూరు

న్యూస్‌రీల్

వరసిద్ధుని సేవలో పాట్నా జడ్జి



పాట్నా హైకోర్టు న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఏఈఓ

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సునీల్‌దత్తు మిశ్రా దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా సోమవారం స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ ఏఈఓ హరిమాధవ రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

క్రూర మృగాలకంటే దుర్మార్గుడు చంద్రబాబు



మాట్లాడుతున్న నారాయణస్వామి

కార్వేటినగరం : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు క్రూర మృగాలకంటే దుర్మార్గుడని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి అన్నారు. పుత్తూరు పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు విద్యార్థి దశ నుంచే కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పైశాచిక ఆనందం పొందేవారని గుర్తుచేశారు. ఇప్పటికీ అదే ధోరణిలో వివాదాలకు జీవం పోస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మానవ జాతికి చెందిన వాడుకాదని, ఆనాటి రాక్షస జాతికి చెందిన వాడన్నారు. పేదల అభివృద్ధి కోసం సంక్షేమాలు అందిస్తూ పేదలను అక్కున చేర్చుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఎల్లో మీడియాలో విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తే వాటిపై కూడా రోత రాతలా అని ప్రశ్నించారు.

ఆడుదాం ఆంధ్రను వినియోగించుకోండి

గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయికి ఆయన ఆకాంక్షించారు. విద్యార్థి దశలో ఒత్తిడిని తగ్గించేందుకు ఈ క్రీడలు దోహదపడుతాయని చెప్పారు.

ఎన్నికల బదిలీలకు కసరత్తు

చిత్తూరు కలెక్టరేట్ : త్వరలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి బదిలీలకు కసరత్తు మొదలైంది. బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను ఎన్నికల సంఘం జారీ చేసింది. అధికారులకు బదిలీలకు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులను ఎన్నికల కమిషన్ ఈ నెల 21న జారీ చేసింది. సొంత జిల్లాలో పనిచేస్తున్న అధికారులను, ఒకే జిల్లాలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న అధికారులను బదిలీ చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే 2024 జూన్ నాటికి ఉద్యోగ విరమణ చేయనున్న అధికారులకు, ఎన్నికల విధులు నిర్వర్తించే సెక్టోరల్, జోనల్ అధికారులకు బదిలీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఎన్నికల విధుల్లో డిప్యూటీ కలెక్టర్లు ఆర్‌ఓలు, ఈఆర్‌ఓలుగా ఉంటారు. ఇక తహసీల్దార్లు ఏఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలుగా విధులు నిర్వహిస్తారు. కాబట్టి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వీరందరినీ బదిలీ చేస్తారు. అదే క్రమంలో ఎన్నికల నిర్వహణలో వివిధ కార్యక్రమాలకు సంబంధించి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తున్న జిల్లా అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. బదిలీల కసరత్తు నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపే పనిలో కలెక్టరేట్ అధికారులు నిమగ్నమయ్యారు.

నేటి నుంచి ఆడేద్దాం.. గెలిచేద్దాం!

- చిత్తూరు మెసానికల్ మైదానంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



జిల్లా కేంద్రంలో పోటీలు నిర్వహించే మెసానికల్ మైదానం

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్ర క్రీడాపోటీల కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలను సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు. జిల్లా స్థాయిలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కే రోజా పోటీలను ప్రారంభించనున్నారు. మంగళవారం ప్రారంభం కానున్న ఈ పోటీలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసింది. జిల్లా వ్యాప్తంగా ఈ క్రీడలకు 1,31,638 మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన 515 క్రీడామైదానాల్లో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

మెసానికల్ మైదానంలో ఏర్పాట్లు

జిల్లా స్థాయి కార్యక్రమాన్ని చిత్తూరులోని మెసానికల్ మైదానంలో ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పకడ్బందీగా నిర్వహించింది. కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాల మేరకు ముందస్తు ఏర్పాట్లను సోమవారం జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బాలాజి పర్యవేక్షించారు. మంత్రుల చేతుల మీదుగా మంగళవారం ఉదయం ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభించనున్నారు.

జిల్లాలోని అన్ని మండలాల్లో..

జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 26 నుంచి జనవరి 9వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల స్థాయిలో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలో జనవరి 10 నుంచి 23 వరకు, మండల స్థాయిలో విజేతలకు నియోజకవర్గ స్థాయిలో జనవరి 24 నుంచి 30వ తేదీ వరకు, నియోజకవర్గ స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు, జిల్లా స్థాయి విజేతలకు ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీ వరకు పోటీలు నిర్వహించనున్నారు. గెలుపొందే క్రీడాకారులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నారు.

ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాం

జిల్లా వ్యాప్తంగా గ్రామ ,వార్డు సచివాలయాల పరిధిలో మంగళవారం నుంచి ఆడుదాం–ఆంధ్ర క్రీడాపోటీలు ప్రారంభం అవుతాయి. ఈ పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాం. జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా జిల్లా కార్యక్రమం ప్రారంభించనున్నాం.

– షణ్మోహన్, కలెక్టర్, చిత్తూరు

ప్రేమ సందేశం



సందేశమిస్తున్న పాస్టర్

చిత్తూరు రూరల్: లోకరక్షకుడు, శాంతి కాముకుడైన ఏసు ప్రభువు ఈ లోకమునకు ప్రేమ సందేశాన్ని తీసుకొచ్చాడంటూ చర్చిల్లో మత పెద్దలు బోధనలు చేశారు. జిల్లా అంతటా సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలన్నీ క్రైస్తవులతో నిండిపోయాయి. రోజంతా ఆరాధనలు, ప్రార్థనలతో పరవశించిపోయాయి. మత ప్రబోధకులు సభికులకు క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించారు. కరుణ, ప్రేమ, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తనజీవితం ద్వారా మానవాళికి ఏసుక్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ప్రబోధించారు. క్రీస్తు జన్మ విశేషాలతో క్రైస్తవులు పునీతులయ్యారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



కొవ్వొత్తులు వెలిగిస్తున్న క్రైస్తవులు





క్లుప్తంగా

నేడు పాఠశాలలు తప్పనిసరిగా పనిచేయాలి

– డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలలు మంగళవారం తప్పనిసరిగా పనిచేయాలని డీఈఓ విజయేంద్రరావు సూచించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలకు ఈనెల 26 ఆప్షనల్ సెలవును ప్రకటించలేదన్నారు. పాఠశాలలు మూసివేయడానికి వీల్లేదని స్పష్టంచేశారు. పాఠశాలలు తప్పనిసరిగా పనిచేసేలా డీవైఈఓ, ఎంఈఓలు పర్యవేక్షించాలని డీఈఓ ఆదేశించారు.

ఉరివేసుకుని మహిళ మృతి

ఓజిలి: మండలంలోని పెదపరియ ఎస్సీ కాలనీకి చెందిన పీ.చెంగమ్మ(43) ఉరివేసుకుని తనువు చాలించింది. పోలీసుల వివరాలు.. పెదపరియ దళితవాడకు చెందిన చెంగమ్మ ఇంట్లో ఒక్కటే నివాసం ఉంటోంది. ఆదివారం రాత్రి భోజనం తర్వాత ఒక్కటే నిద్రించింది. ఈ క్రమంలో ఉదయం ఎంతకీ తలుపు తీయకపోవడంతో గ్రామస్తులు అనుమానం వచ్చి తలుపులు బద్ధలు కొట్టగా ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. నాయుడుపేట రూరల్ సీఐ సోమయ్య సంఘనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలికి భువనగిరిపాళెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నట్టు తెలుసుకుని ఆ కోణంలో విచారణ చేపట్టారు. మృతురాలి కుమార్తె సుస్మిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
Teachers for VI to X Social Studies & Computers, Mother Teachers for LKG to I Class & PROs. Eligible candidates may forward the resume to WhatsApp/contact before 30-12-2023. TIRUPATI.
9849092981

WANTED ASHOK LEYLAND
Hithaishi Motors a Reputed Ashok Leyland L.C.V Dealer in Rayalaseema Highest Paymasters in the industry. Require following Professionals:-
1. TEAM LEADERS
Qualification:- Any Degree with 3to 5 Years Exp,Same Field.
Locations:- Chittoor, Madanapalli
2. RESIDENTIAL SALES EXECUTIVES
Qualification:- Any Degree with 2 to 3 Years Exp. Freshers also can apply.
Locations :- Punganur, Pileru, Madanapalli, Kotha Kota, Srikalahasti, Chittoor
Note: above location near mandals also apply
3. TECHNICIAN HELPERS
Qualification:- SSC Or ITI (Motor Mechanic and Diesel Mechanic) with 1 to 2Yrs. Exp. Fresher also can apply.
Locations :- Tirupati
4. AUTOMOBILE ELECTRICIAN
Qualification:- SSC Or ITI Electrician with 1 to 2 years Exp.
Locations :- Tirupati
Cont:- 9133355835 Mail: hithaishimotorshr@gmail.com

సకాలంలో సర్టిఫికెట్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష పథకంతో సకాలంలో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందాయి. ఈ పథకం అమలుతో చాలా రోజులుగా ప్రజలకు అందని సర్టిఫికెట్లు మంజూరయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేసింది. ప్రతి గ్రామంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ పథకంలో సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారుల అభిప్రాయాలు వారి మాటల్లోనే.... – చిత్తూరు కలెక్టరేట్

జనవాక్కు


జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్ అందుకుంటున్న లబ్ధిదారు (ఫైల్)

ఆఫీసుల చుట్టూ తిరిగాను



నేను కూలి పనులు చేసుకుంటుంటాను. కులధ్రువీకరణ పత్రం అవసరమని చాలా సార్లు కార్యాలయాల చుట్టూ తిరిగాను. పలు కారణాలు చెప్పి నాకు అవసరమైన కులధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష పథకం గురించి వలంటీర్ వివరించారు. నాతో పాటు మా ఇంట్లో అవసరమైన సర్టిఫికెట్లను అధికారులు మా ఇంటి వద్దకు వచ్చి అందజేశారు. సీఎం చేస్తున్న మేలును ఎన్నటికీ మరువలేము.

- సీనప్ప, సంగనపల్లి గ్రామం, గుడుపల్లి మండలం

ఒక్క రోజులోనే సర్టిఫికెట్ ఇచ్చారు



నేను రోజు కూలీ పనులు చేసుకుంటాను. నేను అంతగా చదువుకోకపోవడంతో సర్టిఫికెట్లకు ఎలా దరఖాస్తు చేసుకోవాలో కూడా తెలియదు. గతంలో క్యాస్ట్ సర్టిఫికెట్ (కుల ధ్రువీకరణ పత్రం) కావాలని తహసీల్దార్ కార్యాలయానికి వెళితే నెలల తరబడి ఇచ్చేవారు కాదు. ప్రస్తుతం అలా కాదు జగనన్న సురక్ష పథకంలో మా ఇంటి వద్దకే వచ్చిన అధికారులు నాకు సర్టిఫికెట్ ఇచ్చారు. మార్పు అంటే ఇదే. సీఎం మాలాంటి పేదల కోసం చేస్తున్న మేలును మరువలేము.

- మరెప్ప, బోయినపల్లి, గుడుపల్లి మండలం

ఇంటి వద్దకే వచ్చి ఇచ్చారు



అధికారులు మా ఇంటి వద్దకు వచ్చి కుల ధ్రువీకరణ పత్రం అందజేశారు. గతంలో స్కాలర్‌షిప్ కోసం కులధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉండేది. ఆ సమయంలో రూ.250 ఖర్చు పెడితే, 20 రోజులకుగానీ ధ్రువపత్రం వచ్చేది కాదు. కళాశాలలో త్వరగా అందజేయాలని అక్కడి వాళ్లు ఇబ్బంది పెట్టేవాళ్లు. ప్రస్తుతం అలాంటి సమస్యలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నాకు అవసరమైన కులధ్రువీకరణ పత్రం ఇంటి వద్దకే వచ్చి ఇచ్చారు. అదీ రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా అందజేయడం గొప్ప విషయం.

- సాయితేజ, డిగ్రీ విద్యార్థి, పాలసముద్రం మండలం

ఏ కష్టం లేకుండా సర్టిఫికెట్ అందింది



నేను కరస్పాండెంట్ విధానంలో ఎంబీఏ చేస్తున్నాను. దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన కులధ్రువీకరణ పత్రం తీసుకోవాలంటే పెద్ద ప్రక్రియ. కనీసం 15 రోజులు పడుతుందని చాలా మంది చెప్పారు. అయితే జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి ఏ సర్టిఫికెట్ కావాలో అడిగి తెలుసుకున్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా కులం, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రం పొందాను. జగనన్న సురక్ష కార్యక్రమం ఏ కష్టాలు లేకుండా నాకు సర్టిఫికెట్ వచ్చేలా చేసింది.

- ఎస్‌వి నరేంద్ర, ముడిపల్లి, నగరి మండలం

నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి


చిత్తూరు జిల్లా సహకార బ్యాంక్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి మంగళం: చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను తిరుపతి మారుతీనగర్‌లోని మంత్రి నివాసంలో సోమవారం రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భగనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. చిత్తూరు సహకార బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతూ రైతులకు విశేష సేవలందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ కృష్ణమూర్తి, పాలకవర్గ సభ్యులు కరుణాకరచౌదరి, హరినాథ్‌రెడ్డి, మస్తాన్ సాహెబ్, బాలసుబ్రమణ్యం, బ్యాంక్ సీఈవో మనోహర్ పాల్గొన్నారు.

జగన్ గెలుపునకు యువతే కీలకం : రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం కోసం యువత కీలకంగా వ్యవహరించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నూతన క్యాలెండర్‌ను మంత్రి పెద్దిరెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు జగన్ అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్, జిల్లా కార్యదర్శి జంపాల రాజేష్, మునికుమార్, శివకృష్ణయాదవ్, అనీల్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

భావితరాలకు తెలుగు సంప్రదాయ విలువలు


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డెప్యూటీ సీఎం నారాయణస్వామి, టీటీడీ ఈవో

- ఆటా ముగింపు సంబరాల్లో డెప్యూటీ సీఎం నారాయణస్వామి

తిరుపతి కల్చరల్: తెలుగు సంస్కృతి, సంప్రదాయ విలువలను భావితరాలకు అందించేందుకు నేటి యువత కృషి చేయాలని డెప్యూటీ సీఎం నారాయణస్వామి పిలుపు నిచ్చారు. అమెరికా తెలుగు అసోసియేషన్ సాంస్కృతిక సంబరాల ముగింపు కార్యక్రమం మహతి కళాక్షేత్రంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డెప్యూటీ సీఎంతో పాటు టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, టీటీడీ విద్యాశాఖ అధికారి భాస్కర్‌రెడ్డి, ఐఎంఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీహరి, ఆటా అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు. అన్నమాచార్య సంకీర్తనల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం టీటీడీ ఈవో మాట్లాడుతూ సాంస్కృతిక సేవా కార్యక్రమాలు చేస్తూ మాతృభూమిని మరిచిపోకుండా ఉండడం అభినందనీయమన్నారు. టీటీడీ విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విదేశాల్లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులకు ఆటా నేతలు తగు సలహాలు ఇచ్చి తోడ్పాటు అందించాలని కోరారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి మాట్లాడుతూ నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో సైతం మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ యువతను భాగస్వామ్యం చేస్తున్న ఆటా అసోసియేషన్‌ను అభినందించారు. ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు 30 ఏళ్లుగా కృషి చేస్తున్నామన్నారు. అమెరికాలోని తెలుగు వారికి మన సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేస్తూ యువతను భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. ఓబిలీ హోమ్స్ అధినేత ఓబుల రామచంద్రారెడ్డి ఆటా సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో ఆటా ఎలక్ట్ ప్రెసిడెంట్ జయంత్ చల్లా, కోశాధికారి సతీష్‌రెడ్డి, పూర్వ అధ్యక్షుడు పరమేష్ భీమ్‌రెడ్డి, ట్రస్టీ కాశీ కొత్త, మీడియా సలహాదారుడు ఈశ్వర్ బండా, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా రచయితల సంఘం ఏర్పాటు


తిరుపతి రచయితల సంఘం నూతన కార్యవర్గం

తిరుపతి కల్చరల్: తిరుపతి జిల్లా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈమేరకు సోమవారం సాయంత్రం గంధమనేని శివయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో తిరుపతి జిల్లా రచయితల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడిగా ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు, అధ్యక్షుడిగా డాక్టర్ సాకం నాగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తోట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాసాని, తమటం రామచంద్రారెడ్డి, కార్యదర్శిగా డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా యువశ్రీ మురళి, డాక్టర్ మాలేపట్టు పురుషోత్తమాచారి, కోశాధికారిగా ఏనుగు అంకమ నాయుడు, సలహా మండలి సభ్యులుగా ఆచార్య మధురాంతకం నరేంద్ర, డాక్టర్ శైలకుమార్, ఆచార్య మధుజ్యోతి, గంగవరం శ్రీదేవి, వి.ప్రతిమ, గాలి గుణశేఖర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate

HOUSE FOR SALE
■ తిరుపతి చెర్లోపల్లి సర్కిల్ మెయిన్ రోడ్డుకి అతి దగ్గరగా శ్రీవారి నగర్ ప్లాట్లలో G+2 House అమ్మకానికి కలదు. లోన్ సౌకర్యం కలదు. 94917 72546, 970 5568 777.

PLOT FOR SALE
■ మా వద్ద తుడా Approved & Farm Lands Plots సరసమైన ధరలకే లభించును. No Brokers, No Commission Agents 1 అం. 17,000. సంప్ర: మార్కెటింగ్ అసోసియేట్. 9396229505.

TOLET
■ తిరుపతి S.V.జూ పార్క్ రోడ్డులో 150 అ.ల రోడ్డు ముఖానికి 60x60 3 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. 9848075479, 9182165722.

Services
■ ఋణాలు, వ్యక్తిగత, వ్యవసాయం, వ్యాపార ఋణం, తక్కువ వడ్డీ, సిబిల్ అవసరం లేదు, NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. సిటీకాపిటల్ సర్వీస్, వివ్వ.87690 57367.

TOURS & TRAVELS
■ నర్మదా నది పుష్కర యాత్ర 09.05.2024, 4 రోజులు ఉజ్జయిని, ఓంకారేశ్వరం, మహంకాళి శక్తి పీఠం టికెట్ ఒక్కొంటికి 5000/- ST ట్రావెల్స్. 9885853240.

Wanted
■ ప్రముఖGovt.(R)Co.కిమండలాలవారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను.అ:10th-డిగ్రీ,జీ:22,000-30,000 ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 8008830057.
■ JOB VACANCY: MAX PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9346416039
■ PSS కంపెనీ నందు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. కాసిపెంట్ల డైరీ & రంగంపేటనందు పనిచేయుటకు కావలెను.అ: 10th, డిగ్రీ,జీ.EPFకటింగ్ పోను12870. 9000924220.
■ Office Boy & ప్యాకింగ్ హెల్పర్ & సెక్యూరిటీ గార్డ్స్ & Ex-Army బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో, M.R.Palli, తిరుపతిలో పనిచేయుటకు కావలెను.9989139239, 8904040900.
■ తిరుపతిలోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడి టెలికాలర్స్ కావలెను. జీతం+ Incentives, కలవు. ✆ 9000337907.
■ Ex-Army సెక్యూరిటీ గార్డ్స్ ఏజెన్సీల్లో అనుభవం కల్గిన ఫీల్డ్ ఆఫీసర్, మార్కెటింగ్ మేనేజర్, కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన స్త్రీ,పురుషులు తిరుపతిలో కావలెను.7396016024, 8904040900.
■ మా వద్ద ఇంట్లో పనిచేయుటకు భార్యభర్తలు, ఫామ్ హౌస్ వద్ద పనిచేయుటకు భార్యాభర్తలు మరియు మా కంపెనీలో పనిచేయుటకు మేనేజర్, సూపర్‌వైజర్, వాచ్‌మెన్, పూజారి కావలెను. అందరికీ వసతి సదుపాయం కలదు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర:9866373734, 9642020693.
■ తిరుపతి పట్టణంలో జువెలరీ షాప్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ: 12 గంటలు, జీతం: 15,000, సెల్: 89789 96744.
■ తిరుపతి, లీలామహల్ దగ్గర గల అక్షర ఎడ్యుకేషన్ సర్వీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Ex-0-3, Qul: Degree, MBA/B.Tech, Salary:10,000 to 15,000, Contact : 9966663038.
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177738926
■ Wanted Female Hostel incharges (Un Married Only) Salary Upto: 11000/- and Telecallers. Salary: 10,000/- Qualification Any Inter/Degree. Location : Tirupati. Contact: 7036316858, 8978180843
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మెసేజీలు పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక

తెప్పలపై శ్రీకామాక్షమ్మ వైభవం



తిరుపతి కల్చరల్: కపిలేశ్వర స్వామి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం రాత్రి శ్రీకామాక్షి అమ్మవారు తెప్పపై విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీకామాక్షి, లక్ష్మీ, సరస్వతి అమ్మవారు కపిలతీర్థం పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం ఆలయ గోడలు ధ్వంసం


దుండగులు ధ్వంసం చేసిన ఆలయ గోడలు

వి.కోట: గుప్తనిధుల కోసం మండలంలోని కృష్ణమ్మ కొండ ఆలయ గోడలను, తలుపులను ఆదివారం రాత్రి దుండగులు పగలగొట్టారు. ఆలయ తలుపు తాళాలను పగులగొట్టి, రాళ్లతో నిర్మించిన ఆలయ గోడలను బద్దలకొట్టి గుప్త నిధుల కోసం లోనికి చొరబడి టెక్స్‌మో మోటార్‌ను సైతం ఎత్తుకెళ్లారు. గతంలోనూ గుప్త నిధుల కోసం ఈ ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు జరిపారు. అయితే ప్రస్తుతం ఆలయం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా సీసీ కెమెరాలను ధ్వంసం చేసి ఆలయంలో యథేచ్ఛగా తవ్వకాలు చేపట్టారు.

రాగి తీగల చోరీ


దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్

పాలసముద్రం : మండలంలోని నిశ్శింకాపురంలో నరసింహనాయుడు రైతుకు బోరు మోటారుకు అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగలను సోమవారం దుండగులు చోరీ చేసి తీసుకెళ్లినట్లు రైతు తెలిపారు. రైతు నరసింహనాయుడు మాట్లాడుతూ బోరు మోటారుకు ప్రభుత్వం అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగుల గొట్టి అందులో ఉన్న రాగి తీగలను చోరీ చేశారని చెప్పారు.

వడమాలపేటలో అక్కచెల్లెళ్ల అదృశ్యం


మస్తానీ


ఆఫ్రీన్

పుత్తూరు: వడమాలపేటకు చెందిన మస్తానీ(13), ఆఫ్రీన్(5) అక్కా చెల్లెలు కనబడడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. ట్రైనీ డీఎస్పీ సింధూ ప్రియ కథనం మేరకు, గుంటకట్ట వీధికి చెందిన అబ్దుల్ రషీద్, బద్రోనీ దంపతుల కుమార్తెలు మస్తానీ, ఆఫ్రీన్ ఇద్దరూ కనిపించడం లేదని వీరి బంధువు రజియా సోమవారం వడమాలపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్త అబ్దుల్ రషీద్‌తో గొడవల కారణంగా బద్రోనీ గత కొంత కాలంగా తిరుత్తణిలోని తన అమ్మగారింటికి వెళ్లిపోయింది. అబ్దుల్ రషీద్ రేణిగుంట మండలం అన్నసానిపల్లెలో మేస్త్రీ పని నిమిత్తం అక్కడే ఉంటున్నాడు. పిల్లలిద్దరినీ సమీప బంధువు రజియా వద్ద వదిలి వెళ్లాడు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి పిల్లలు ఇద్దరూ కనిపించకపోవడంతో రజియా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పిల్లలిద్దరూ అమ్మ దగ్గరకు వెళ్లి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారమ్మ ఆభరణాల అప్పగింత


బంగారమ్మ ఆభరణాలను అప్పగిస్తున్న రజక సంఘనాయకులు

కార్వేటినగరం: నగరం ప్రజలు కొంగుబంగారంగా కొలిచే శ్రీ బంగారమ్మ అమ్మవారి ఆభరణాలను సోమవారం ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో అప్పగింతలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. బంగారమ్మ జాతరను పురస్కరించుకుని 17వ తేదీ ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో అమ్మవారి బంగారు విగ్రహంతోపాటు, అమ్మవారి ఆభరణాలను సంస్థానాధీశుల ఆనవాయితీ ప్రకారం రజకులకు అప్పగించారు. దీంతో అప్పటి నుంచి వారం రోజుల పాటు అమ్మవారిని పోలీసుల బందోబస్తు మధ్య గ్రామ వీధుల్లో ఊరేగించారు. జాతర అనంతరం బంగారమ్మ ఆలయంగా కొనియాడే ఇంటిలో ప్రతిష్ఠించి రజకులు వారం రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం సోమవారం అమ్మవారి విగ్రహంతో పాటు, పాత నగలు, అమ్మవారి జాతరకు భక్తులు సమర్పించిన వెండి, బంగారు ఆభరణాలను గ్రామస్తుల సమక్షంలో ఆలయ అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యాక్షుడు రంగనాథమొదలి, కార్యదర్శి చంద్రశేఖర్‌పిళ్లైకి అప్పగించారు. అనంతరం అమ్మవారిని ఆభరణాలను లాకర్‌లో భద్రపరిచారు.

కుక్క గొడవ.. వ్యక్తిపై సుత్తితో దాడి

చిత్తూరు అర్బన్: కుక్క తీసుకువచ్చిన గొడవ ఇద్దరి మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ గొడవలో ఓ వ్యక్తి తలపై సుత్తితో కొట్టడంతో రక్త గాయాలయ్యాయి. వన్ టౌన్ ఎస్ఐ భారతి కథనం మేరకు.. పుత్తూరు రోడ్డులోని రాజాజీ నగర్‌కు చెందిన వెంకటేష్ మెకానిక్‌గా పని చేస్తూ.. తన స్నేహితుడి కుక్కను చూసుకుంటున్నాడు. సోమవారం తన వద్ద ఉన్న కుక్క ఎదురింటికి పరుగెత్తుకుంటూ వెళ్లగా అక్కడ ఇద్దరు పిల్లలు కింద పడ్డారు. పిల్లల తండ్రి గంగాధరం దాన్ని రాయితో కొట్టాడు. కుక్కని రాయితో కొట్టడాన్ని వెంకటేష్ ప్రశ్నించగా ఇద్దరి మధ్య మాట మాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. ఈ గొడవలో గంగాధరం, ఇతని మామ చంద్ర ఇద్దరూ కలిసి వెంకటేష్ పై దాడికి పాల్పడ్డారు. సుత్తి తీసుకున్న గంగాధరం వెంకటేష్ తలపై కొట్టడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. దీంతో అతన్ని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడికి తలపై 11 కుట్లు వేసినట్టు వైద్యులు తెలిపారు. వెంకటేష్ ఫిర్యాదు మేరకు గంగాధరం, చంద్రయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హంద్రీ–నీవా కాలువలో జలహారతి


తీర్థం వద్ద కృష్ణా జలాలకు పూజలు చేస్తున్న రైతులు, వైఎస్సార్‌సీపీ నేతలు

బైరెడ్డిపల్లె : హంద్రీ–నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు మండలంలోని తీర్థం గ్రామ సమీపంలోకి సోమవారం చేరుకున్నాయి. దీంతో రైతుల ఆనందం వ్యక్తం చేస్తూ నీటి ప్రవాహంలో పసుపు, కుంకుమ, చీర, పుష్పాలను వదిలి పూజలు చేశారు. సర్పంచ్ జ్యోతమ్మ, ఎంపీటీసీ రవీంద్రమ్మ, రైతులు నీటిని ఇచ్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హంద్రీ–నీవా కాలువ ద్వారా నీరు వస్తే బీడు భూముల్లో పంటలు సాగు చేసుకోవచ్చని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నో బోర్లు వేసినా చుక్క నీరు పడలేదని, ఇప్పుడు నీటి సమస్య తీరిందని హర్షం వ్యక్తం చేశారు.

పెద్ద పంజాణిలో..

పెద్దపంజాణి: హంద్రీ–నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు మండలం మీదుగా కుప్పానికి వెళుతున్నాయి. ఈ తరుణంలో సోమవారం వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి జలహారతి ఇచ్చారు. నీటిలో చీర, పసుపు, కుంకమ, పూలు వదిలిపెట్టి పూజలు చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు.